కథ

# మలయ మారుతం

వడలి రాధాకృష్ణ

పంచుకునే వారుంటే తనలోని వేదనను దోసిళ్ళతో ఇవ్వాలనుంది, ఉప్పెనతానై గర్జించిన సముద్రం ఇప్పుడు ఏమీ తెలియని నంగనాచిలా కన్పిస్తోంది.

అటువైపుగా కదిలాడు.

తనలో తనకే ఆశ్చర్యంగా అన్పిస్తోంది. అంతా ఓ సంభ్రమంగా ఉంది.

అసలు అంతా నిజమే!

ఫాతిమా.... పది ...ఎక్కడ... ఏమైనట్లు.

ఆక్షణాలు కరిగిపోయి ఇరవైనాలుగు గంటలు కూడా కాలేదు.

ఉపద్రవం కట్టలు త్రెంచుకుని వచ్చి పడిపోయింది. రెక్కలు విరిగిన విహంగమైపోయి ఒక ఉన్మాది చేతిలో జటఖడ్గంలా మారిపోయింది.

ఇప్పుడు మాత్రం ఏమీ తెలియని అమాయకత్వం నటిస్తోంది. చిన్న చిన్న అలలతో ఆటలాడుకుంటోంది. తీరం వరకూ దూసుకుని వచ్చి తీరాన్ని ముద్దులతో తడిపిపోతోంది. దూరాన సముద్రం ప్రశాంతంగా అగుపిస్తోంది. తాను పుట్టిన తర్వాత ఊహ తెలిపినప్పటికినుండి చూస్తునే ఉన్నాడు. కడవి అలలతో మమేకమవుతూనే ఉన్నాడు ఆంధ్రూస్!

విపత్తుల వలయాలలో వక్రీభవనం చెందుతూనే ఉన్నాడు.

కానీ రాకాసి కోరలతో చీల్చి చెండాడి ఎన్నో ఆశలను అడియాశలను జేసిన ఆ హృదయ విదారక దృశ్యాల్ని తల్చుకుంటేనే కంపించి పోతున్నాడు. జన జీవనం పూర్తిగా అస్తవ్యస్తమైపోయిన క్షణాలు అవి. సముద్ర తీర ప్రాంతమంతా కల్లోల కడలిగా అగుపిస్తోంది.

పేపరుమటుకు ఆ సునామీ భీకర హృదయ విదారక దృశ్యాల్ని హృద్యంగా ప్రదర్శిస్తున్నాయి. ఫాతిమా కోసం తన కళ్ళు అతృతగా వెతుకుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, నాయకులు ఒక్కొక్కరూ వచ్చి అక్కడి వారిని పరామర్శించి వెళుతున్నారు. వారివారి స్థాయిలను బట్టి పేపరు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలు ఫోటోలను, క్లిప్పింగులను హైలెట్ చేసి చూపిస్తున్నాయి.

నిన్న సరిగ్గా ఈ సమయానికే కల్లోల ప్రళయమై విరుచుకు పడిపోయింది. హాహాకారాలు, విరుచుకుపడ్డ కెరటాల బారి నుండి తప్పించుకున్నవారు, చిక్కి ప్రాణాలు అర్పించుకున్నవారు ఎందరెందరో విగత జీవులయిపోయారు. మధ్యలో ఇంతవరకు జాడతెలియని ఫాతిమా ... ఇలాంటివారు మరెంత మంది ఉన్నారో.

అంతటి ఉద్వేగంలోను ఆంధ్రూస్‌కి చిన్నగా నవ్వు వచ్చింది.

ఈ సృష్టిలో మహా జ్ఞానులమని విర్రవీగిన ఎందరో మనుషులు ప్రమాదాల బారిన మరణించారు. జ్ఞానం లేని పశుపక్ష్యాధులు, మట్టి వాసనల్ని, ప్రకృతి గమనంలోని మార్పులను, ప్రమాద ఘంటికలను లిప్తకాలం ముందుగానే పసికట్టి కట్టలు త్రెంచుకుని పారిపోయి ప్రాణాలను నిలబెట్టుకున్నాయి.

తానేమీ పెద్దగా చదువుకోలేదు, కానీ, కొన్ని అధ్యయనం చేయగలడు. లోకంలోని ఎగుడు దిగుడల్ని చక్కగా అంచానా వేయగలడు.


తనకున్న కొద్దిపాటి ఊహలతో జ్ఞానాన్ని నిర్వచించుకుంటుంటే ఏదశలోను అదిపొంతన కుదరని అంశంగానే మిగిలి వెక్కిరిస్తోంది.

అసలు జ్ఞానానికి సూత్రబద్ధత ఎక్కడుంది?

చంద్రమండలాన్ని సందర్శించి వచ్చిన వ్యోమగామి తనకు తెలియని ఎన్నో విశ్వాంత రహస్యాలను తెలుపుకోవడానికి, తన వైజ్ఞానికి పరిధి విస్తృతి కోసం ఎన్నో ఆపసోపాలు పడుతూంటే, ఏమీ తెలియని అవమాయకుడు తన జీవితానికి అర్ధం తెలియక బాధపడుతూనే ఉన్నాడు.

కానీ ఎన్నో యుగాల చరిత్రకు ఆధారం ఉన్నా, ఈ భూమి మీద ఏ మనిషీ శాశ్వతంగా మిగలలేదు, మిగలబోడన్న కఠోర వాస్తవాలు తెలిసినా కూడా స్వార్థం సంకుచితత్వాలు అనేవి మనిషిని పెనవేసుకుని ఈ నాటికీ పతనం చేయడం మాత్రం మానలేదు.

ఆలోచిస్తుంటే జ్ఞానం అనే పదానికి



నిర్వచనం కనబడుతూన్నట్లనిపిస్తోంది. ఆండ్రూస్‌కి.

అక్కడ ఇసుక నేల మీద అతగాడి నడక సజావుగా సాగుతూనే ఉంది. ప్రక్కనే ఉన్న సర్వీతోట. ఉప్పెన పుణ్యమా అంటు చాల చెట్లు కూలిపోయి ఉన్నాయి. కొన్నిమటుకు కొంచెం ఒరిగిపోయి కొన ఊపిరితో బ్రతుకు నేపథ్యాన్ని పునరుద్ధరించుకోవడం కోసం వీచేగాలి కెరటాలతో కలిసి సన్నగా ఈలలు వేస్తున్నాయి.

ఆండ్రూస్‌కి అంతా నిర్వేదంగా ఉంది. కదులుతున్న కాళ్ళు ఒక్కసారిగా ఆగిపోయాయి. గాలి ఈలల మధ్యలో లీలగా ఓ మనిషి ఏడ్పులు విన్పిస్తున్నాయి. అటుగా కదిలాడు.

అవును కూలిపోయిన సర్వీచెట్ల మధ్యలో మృత్యుంజయిలా ఉంది ఆ పసిపాప. నెలల శిశువు. ఎక్కడినుంచో కొట్టుకు వచ్చిన దాఖలాలు అగుపిస్తున్నాయి.

చటుక్కున చేతిలోకి తీసుకున్నాడు. చుట్టూ చూశాడు. ఎవరూ అగుపించడంలేదు. ఆకలితో అలమటిస్తోంది. భుజానికి తగిలించుకున్న చేతిసంచిని తడిమి చూసుకున్నాడు.

ఉదయాన ఏదో స్వచ్ఛంద సేవా సంస్థవారు పంచిన పాలప్యాకెట్ దొరికింది. చట్టుక్కున ఆ పసిపాప నోటికి అందించాడు. ఇప్పుడు ఏడుపు తగ్గుతోంది. ఆ పసిదాని కళ్ళలో మెరుపు కన్పిస్తోంది. ఆండ్రూస్ గుండె ద్రవించినట్లయింది. సున్నితంగా గుండెలకు హత్తుకున్నాడు.

ఏదో ఆధారం దొరికి నట్లనిపించిదేమో ఆ పాప ముఖంలో బోసినవ్వులు వెల్లి విరుస్తున్నాయి. అప్యాయంగా స్పృశించి చూశాడు. ఏడాది కూడా నిండని పసిపిల్ల...... ఎంత ఘోరం.

ఇంటికి తీసుకెళ్ళాడు.

'ఎక్కడినుంచో కొట్టుకొచ్చింది. పోలీసోళ్ళకి ఒప్పగించేస్తే సరి!' '.......'

'అసలే అమ్మాయి కన్పించని దిగులుతో ఉంటిమి'

నీళ్ళు నములుతూ అంటూన్న నాన్న ముఖంలోకి తీక్షణంగా చూశాడు. ఆండ్రూస్.

కొడుకు వ్యక్తిత్వం సామ్యూల్‌కి తెలియంది కాదు. అప్పుడు ఫాతిమాతో ప్రేమలో పడి పెళ్ళాడతానన్నప్పుడూ అంతే!

తాను పట్టిన కుందేలుకు కనీసం మూడు కాదు రెండేకాళ్ళు అనే రకంవాడు.

చెప్పి చూశాడు, మార్తమ్మ కూడా మొగుడితో జత కలుపుతూనే ఉంది. కానీ వాడి మొండితనం వాడిది.

వాడి వ్యక్తిత్వం వాడిది.

కాదనలేకపోవడం వాళ్ళకి తప్పలేదు. కారణం ముసలి తనంలో ఒక్కగా నొక్కకొడుకు. అంతకుమించి తమ పేదరికం.

కొడుకు సంపాదన మీదే బ్రతకాల్సిరావడం అనేవి ప్రతి విషయం లోను వారిని రాజీ పడేలా చేస్తూనే ఉన్నాయి.


'విచారిద్దాం! పాప తరపు వాళ్ళు రారని అనుకోవడం లేదు నేను'

'అదికాదు అబ్బీ! భూమి మీద వాళ్ళకు నూకలు మిగిలితే వస్తారు. నాకు మాత్రం ఈ సునామీలో చెల్లిపోయామనే అన్పిస్తోంది!!

'పోయిన ఫాతిమా.... దొరికిన పాపాయి! ' వివరాలకోసం పిచ్చిగా తిరుగుతున్నాడు ఆండ్రూస్.

సునామీ బాధితుల క్యాంపులలో వెదికాడు. ఆసుపత్రిలలో చూశాడు. పోలీస్ స్టేషనుకు వెళ్ళి కంప్లైంట్ ఇచ్చాడు. పత్రిక ఆఫీసులకి వెళ్ళి వివరించి చెప్పాడు. తాను ఎంతగానో ఇష్టపడే ఫాతిమా జాడ తెలియ రాకపోవడం ఆండ్రూస్‌ని విపరీతంగా కృంగదీస్తోంది.

ఫాతిమా ఏమైనట్లు...' తలచుకుంటే వెన్నులో ఒణుకు ప్రారంభ మవుతోంది. పాపాయికి సంబంధించిన వాళ్ళు ఇక దొరకరన్న నిర్ణయానికి



వచ్చేవాడు.

'మనం కాని ఎవరో అమ్మాయిని ఇంటికి తేవడం...'

'ఇది హిందువు. తెల్సా!!

' నీమతమేమిటో మరిచిపోతున్నావ్'

నాన్న సామ్యూల్ కళ్ళలోకి తీక్షణంగా చూశాడు. ఈ సారి ఆ ముసలోళ్ళు నిక్షిప్తంగా అగుపిస్తున్నారు.

ఒక్కక్షణం వాళ్ళ మధ్య మౌనం నెలకొంది.

ఆఛంటి దాన్ని ప్రేమగా చేతులోకి తీసుకున్నాడు.

ఆ బోసి నవ్వులో కులం మతం తాలుకు ఛాయ లేవీ అగుపించడం లేదు. ఎర్రగా బుర్రగా బొద్దుగా ఉంది. బుడి బుడి చేతులను బొజ్జకేసి కొట్టుకుంటూ కేరింతలు కొడుతోంది.

అంద్రూస్ గుండె ద్రవించింది. చటుక్కున ముద్దులతో ముంచెత్తాడు. మానవీయ స్పర్శతో తాను మమేకమయి నట్లుంది. పకపకా నవ్వుతోంది.

ఆ నవ్వులో చెట్టు మీద వాలిన పాలపిట్టల కిలకిలలు విన్పిస్తున్నాయి. పైరు మీదున్న వరికంకెల్ని ముక్కుతో పొడుచుకుతింటూన్న పిచ్చుక జాతి కిచకిచలు విన్పిస్తున్నాయి.

రెక్కలు విదుల్చుకుని ఎగురుతూ సందడి చేస్తున్న తెల్లని జాతి కొంగల రెక్కల చప్పుడు తాలూకు అరుపులు అగుపిస్తాయి.

చాలా సంతృప్తిగా ఉంది అంద్రూస్‌కి.

తాను క్రిష్టియన్.. పాప హిందువు. మధ్యలో కోరి మను వాడిన ఫాతిమా ముస్లిం!

త్రివేణి సంగమంలో తాను ఊహిస్తున్న జ్ఞానం అజ్ఞానాల తాలూకు ఊహ ఏదోలీలగా అవగతమవుతుంది.

అజ్ఞానంతో అమాయకంగా ఉన్న పసిప్రాణి ఎంతో జ్ఞానాన్ని ప్రోది చేసుకున్నట్లనిపిస్తుంటే, వయసు రీత్యా లోకాన్ని ఎంతగానో చదివిన తనవాళ్ళు అజ్ఞానంతో కులం మతం అంటూ...

అప్రమత్తంగా అంద్రూస్ కళ్ళలోంచి రెండు కన్నీటి చుక్కలు రాలి పడ్డాయి. అవి పెద్దావాళ్ళని అంతగా కదిలించలేకపోతున్నాయి.

ఇక అతగాడికి మిగిలింది... ఓ ధిక్కార స్వరం... ప్రాపంచిక దృక్పథం..... '

అవును .... అంద్రూస్ పాపను పెంచుకోవడానికే నిర్ణయించు కున్నాడు.

'నిన్ను మరలా ఈ జన్మలో చూస్తాననుకోలేదు!' చెదిరిన అతని జుట్టును తమముని వేళ్ళతో సరిచేస్తూ 'అంది ఫాతిమా!

'గడ్డంలోనూ బాగుంటావయ్యా!' మొగుడి ముఖాన్ని తడుముతూ అంది. ఆ మాటలే అంద్రూస్‌కి నచ్చుతాయి. అందుకే ఆనాడు ఆమెను కావాలని మరీ మనువాడాడు. అప్పుడూ ఇప్పుడూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురయినా ఆమె ప్రేమ ఆలం బనతో నెగ్గుకొస్తూనే ఉన్నాడు అంద్రూస్

'తల్చుకుంటే భయమేస్తోంది!'

'ఎందుకు వచ్చేశాగా!'

'గడ్డంలోనూ బాగుంటావయ్యా!' మొగుడి ముఖాన్ని తడుముతూ అంది. ఆ మాటలే అంద్రూస్‌కి నచ్చుతాయి. అందుకే ఆనాడు ఆమెను కావాలని మరీ మనువాడాడు. అప్పుడూ ఇప్పుడూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురయినా ఆమె ప్రేమ ఆలం బనతో నెగ్గుకొస్తూనే ఉన్నాడు అంద్రూస్

'ప్రభువుకరుణించాడు. ఫాతిమా లేకపోతే......!

'ఈ క్రిస్టమస్‌కి కానుక కూడా పంపాడు దేవుడు,' పాపను దగ్గరకు తీసుకుంటూ అంది.

ఉపద్రవం వచ్చిన పదిరోజుల తర్వాత ఫాతిమా అపస్మారక స్థితిలో ఓ ఆసుపత్రిలో ఉందని పేపర్లో చదివాడు. ఆ చూకీ తెలియగానే ఎగిరి గంతేశాడు. మొగుడు చేస్తున్న సపర్యలకి పొంగిపోతోంది ఆమె.

ఆ సంతోషంలో సముద్రపు అలలకు చిక్కిన వైనం. కేకలు పెడుతున్నా నిర్దయగా కెరటాలు తనను లాక్కుపోయిన ఆభ యానక క్షణాలు నుండి నెమ్మదిగా బయట పడుతున్నట్లనిపిస్తోంది ఆమెకు.

'సాయిబులు దాన్ని ఎలా వదిలించుకోవాలా అని చూస్తూంటే మళ్ళీ హిందువులపిల్లని పెంపకానికి తెస్తాడా!
గూడెం గుండె చప్పుళ్ళూ నీకు తెలియడం లేదు!'

'అదే అంద్రూస్ సామీ! చర్చిలో ఇప్పటికే అందరూ నవ్వి పోతున్నారు. మీ అయ్యని చూడు. కొడుకుని కసరలేక, కాని దాన్ని అవుననలేక....'

పక్కింటి ముసలామె మాటలు మంటలు రేపుతున్నాయి.

'మనుషుల్ని ఆదుకోవడం తప్పు అనడం లేదు. కానీ వాళ్ళకి గవర్నమెంటోళ్ళ అనాథ ఆశ్రమాలున్నాయి'

'ముసలోళ్ళు... ఆళ్ళ మాటల్నీ కనిపెట్టయ్యా! అసలు సముద్రం మింగి పడేసిన దాన్ని మళ్ళీ గూడేనికి ఎందుకెత్తుకొచ్చినట్లు చెప్పు!'

ఇప్పుడు నిజంగానే అంద్రూస్ గుండె బ్రద్దలవుతోంది. వెన్నులో ఏదో తెలియని ఒణుకు ప్రారంభమవుతోంది. కన్నోళ్ళు గూడెం జనం కట్టుకున్నదాని గురించి, కనికరించిన దాని గురించిన ఎత్తి పొడుపు మాటలు అసహ్యాన్ని కలుగజేస్తున్నాయి.

ఓ కొత్త జీవితం కోసం. జీవితంలో మొదటిసారి మనసు వెంప ర్లాడ సాగింది. 'అమ్ములు ఫోన్ చేసిందా!' కారు దిగిలోపలికి వస్తూ అంటు న్నాడు అంద్రూస్.

'సెల్‌ఫోను వద్దని పోయింది. తన పెళ్ళికి ఊరంతా పిలవాలంటోంది!' చిన్నగా నవ్వాడు.

'నీలాగే అందరూ కావాలి దానికి!' భర్తకు కాఫీగ్లాసు అందిస్తూ అంది ఫాతిమా!

'కలెక్టరు కళ్యాణా మజాకా!' ఈ సారి అంద్రూస్ నవ్వు మరింత ఊపిరిని ప్రోది చేసుకున్నట్లనిపిస్తోంది.

'గూడేనికి ఓ పూట పోయి రావాల. పోస్టులో శుభలేఖలు పంపితే మొచేయి చూపించే రకం వాళ్ళు!'

' అసలు మనింటి పెళ్ళికి వస్తారంటావా!'

ఫాతిమా మాటలు శబ్దం లేని సంగీత ధ్వనిలా ఉన్నాయి.

' నా కలెక్టరు కూతురు పెళ్ళికి రాకపోతేనా.... నేనే మరల సునామీ తెచ్చి వదిలేస్తాను.

'నీకు దణ్ణం పెడ్తాను! అసలేనీ నోరు మంచిది కాదు. మాట

వెనక్కితీస్కో సామీ!

ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

'కళ్యాణిని కూడా తీసుకెళ్దాం!'

'కలెక్టరుగారు గూడేలకు గుడిసెలకి వస్తారంటారా!'

'చెప్పాగా అంది ఆంథ్రూస్ కూతురు... ఫాతిమా పెంపకం!!' ఈ సారి నవ్వడం ఆమె వంతయింది.

'అక్కడి సర్విత్తేటల్ని కూడా చూపించాలి!'

' అవును జనకుడికి ఆనాడు జానకి దొరికింది, ఇప్పుడు మా చిట్టి తల్లి దొరికింది!!'

ఫాతిమా రామాయణం గురించి మాట్లాడటం చాలా అపురూపమైన అంశంగా అన్పిస్తోంది ఆంథ్రూస్‌కి

' ఆంథ్రూస్ ... ఫాతిమా ... కళ్యాణి!'

'అందుకే నీలాగ ప్రేమలో పడింది.

' పడింది మంచిపై ఆఫీసరుతోనేకదోయ్!'

'అయితే ఇక్కడా లెవెలేనన్నమాట!'

'యస్.కళ్యాణి... నా గారాల పట్టి కళ్యాణి!'

ఆంథ్రూస్ అంతరంగం అతనిలోని ఆ తపన ఫాతిమాకు తెలియంది కాదు. ఆమె ఒక్కోసారి తన తోటి ఈ జీవితం ఆశ్చర్యంగానూ, అద్భుతంగానూ ఫీలవుతూ ఉంటుంది. ఓ అట్టడుగు స్థాయి నుండి ఒక్కో మెట్టు ఎక్కగల్గుతూ.... విజయ సోపానంపై కన్నేసి అటుగా దూసు కెళుతూ.....

అంతా ఓ కలగా అన్పిస్తోంది. ఆమెకు. ఆ ఉపద్రవంలో దొరికిన అమ్మాయిని పెంచుకొనే నేపథ్యంలో గూడెం ప్రజలతో విభే దించడం, పట్నానికి వలస పోయి వ్యాపారాల మీద దృష్టి సారించడం, రాణించడం. అభిమాన పుత్రికను సర్వస్వంగా భావించి గొప్పదానిగా చేయగల్గడం... ఆమె ఇప్పుడు తమ జిల్లాకే కలెక్టరుగా రావడం...

మళ్ళీ కళ్యాణి ముఖంలో చిరునవ్వే సమాధానమయింది. అక్కడున్న అన్ని మతాస్థుల వారు ఆకాలనీలో చేరడానికి అంగీకారాన్ని తెలియజేస్తూ చప్పట్లు కొడుతున్నారు.

'తరువాత తనకు నచ్చిన ఓ హిందూ యువకునితో ప్రేమలో పడటం.... అది పెళ్ళివరకు దారి తీయడం....!' తల్చుకుంటూ ఫాతిమా ఇదంతా కలకాదు నిజమే సుమా! అన్పిస్తోంది.

'శుభలేఖలు గూడెం వాసుల గుండెల వరకు చేరాయంటావా!'

ఆక్షణంలో ఆంథ్రూస్ ఓ పిచ్చి అబ్బాయిలా అగుపిస్తున్నాడు. ఫాతిమాకి మనువు అంతా వెరైటీగా ఉంది.

హిందూ దేవాలయంలో సాంప్రదాయ వివాహం....

క్రైస్తవుల చర్చిలో ఫాదర్ సమక్షంలో ఉంగరాలు మార్చు కోవడం....

ముస్లింల మసీదులో నిఖా కట్టడం....

ఓ ముచ్చట గొలిపే సామాజిక ఉత్సవంలా ఉంది.

ఎప్పుడూ కాదనని కళ్యాణి తండ్రి మాటను ఇప్పుడూ కాద నడం లేదు. తన పొజిషన్, అంతకుమించి తండ్రి వారసత్వ సంపద అన్ని మతాల వారినీ అంగీకరించేలా చేస్తున్నాయి.

ఇంకా చెప్పాలంటే సమాజంలో తాను సంపాదించిన ఉన్నత స్థానం అన్ని మతాంతరాలను పూడ్చి పడేస్తోంది.

దానికి తోడు ఆంథ్రూస్ వ్యాపారాల్లో రాణించి బాగా డబ్బు సంపాదించడం వల్ల ఆ ప్రతిష్ఠ మతాల సంకుచిత కోణాల మూలాలను తుడిచి పడేస్తోంది.

వేద పండితుల మంత్రాల ఘోష

చర్చిఫాదర్

మసీదు ముల్లా కొత్త దంపతుల చేత ప్రమాణం చేయిస్తూంటే అక్కడ ఏదో నవలోకం ఆవిష్కృతమవుతోంది. మూడు మతాల సాంప్రదాయాలు చక్కగా గౌరవింపబడుతున్నాయి.

గూడెంగూడెం అంతా పెళ్ళికి తరలిరావడం ఆంథ్రూస్‌ని పులకింతకు గురి చేస్తోంది. ఆ నేపథ్యంలో మూడు మతాధి పతులకు కట్నకానుకలు విపరీతంగా ముట్టాయి.

అందరూ నవదంపతుల్ని ఆశీర్వదించి భోజనాల వైపు కదులు తున్నారు.

ఆథ్రూస్, ఫాతిమాల ధైర్యాన్ని, దాని వెనుక వారి వాస్తవిక దృక్ప థాలను ముక్తకంఠంతో అందరూ కొనియాడు తున్నారు.

'మా ఊరి కళ్యాణి మా జిల్లాకే కలెక్టరుగా రావడం మా అదృష్టం. మా అమ్మాయి హయంలోనే మా అందరికి పక్కా ఇళ్ళు మంజూరు చేయవలసినదిగా కోరుతున్నాం!

చాలా మంది పేద ప్రజానీకం చేస్తూన్న ప్రతిపాదనకు ఆమే చిరనవ్వే సమాధానమయింది.

ఆయా మతాల వారు సమర్పించిన వినతి పత్రం పులుకు చాలా సంశయంగా తోస్తోంది.

మతాల వారీగా కోరిన చోట... కోరిన విధంగా ఇళ్ళు కట్టించి ఇవ్వాలని వారి ప్రతిపాదన.

ఆమెలో ఓ మౌనవేదన నెలకొని ఉంది. ఓ సదాశయాన్ని వెన్నంటి ఉన్న నీలినీడ ఒకటి చుట్టు ముట్టేస్తోంది.

ఆ ప్రతిపాదన తనకు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నది వాళ్ళు గ్రహింపకపోలేదు.

పెళ్ళిపందిరిలో పెళ్ళి కూతురుగా సిగ్గుల్ని సింగారించుకున్న కళ్యాణి ఒక్కసారి తన కలెక్టరు హోదాలోకి పరకాయ ప్రవేశం జేసి నెమ్మదిగా నోరు విప్పింది.'మతమేకావాలనుకుంటే ఇల్లు ఉండదు! కానీ ఉండటానికి గూడు కావాలనుకుంటే మతాంతరాలకు దూరమవుదాం!!'

కూతుర్నిచూస్తుంటే ఆంథ్రూస్‌కి చాలా గర్వంగా అన్పిస్తోంది. యస్! తన పెంపకంలో వికసించిన వ్యక్తిత్వం అది. ఓ సంతృప్తి తాలూకు ఆనంద ఉచ్ఛ్వాస అతనిలో నెలకొని ఉంది. కొద్దిపాటి మానసిక ఘర్షణ అనంతరం వారందరిలో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవహించింది 'పాతిమా ఆంథ్రూస్ కాలనీ! దానికి కలెక్టరు హోదాలో మీరే శంఖుస్థాపన చెయ్యాలి!!' గుంపులా వెనుక ఉన్న కుర్ర స్వరం ఒకటి గట్టిగా అంటోంది.

మళ్ళీ కళ్యాణి ముఖంలో చిరునవ్వే సమాధానమయింది. అక్కడున్న అన్ని మతాస్థులవారు ఆకాలనీలో చేరడానికి అంగీకారాన్ని తెలియజేస్తూ చప్పట్లు కొడుతున్నారు.

' అన్ని సమస్యలు ఆర్థిక అంశాలు వద్దే ప్రారంభమవుతాయి. మరలా అక్కడే అంతమవుతాయి.'

జ్ఞానిగా ఆంథ్రూస్ ఓ సరికొత్త మానవీయ స్పర్శను ఆపాదించు కున్నట్లు అన్పిస్తుంది.

అవును మరి... మెతుకు లేకపోయినా మతమే కావాలి అన్న వ్యక్తి ఒక్కడు కూడా ఆ కాలనీలో ఇప్పుడు కన్పించడం లేదు.